

19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 05 ఏప్రిల్ 2025 పేజీలు : 8

## ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక దృష్టి సారించాలి

- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టుకుండా చూడాలి
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 4 :** ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కాదారి పట్టుకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు నీలాదేవి, శంకర్, రాంబాబు నాయక్, లక్ష్మినారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులకు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత స్వాగతం పలుకగా, పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టుకుండా చూడాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ తప్పకుండా పాటించాలని అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రతి నెల చివరిరోజున పౌరహక్కుల దినోత్సవం నిర్వహించి చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం అమలుకు కమిషన్ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి మాట్లాడుతూ విద్యాహక్కు చట్టాన్ని తూచాతప్పకుండా పాటించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో కూడా పేదలకు 25 శాతం సీట్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బిఎస్. లత, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఆర్డీవోలు మధుసూదన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, జిల్లా షెడ్యూల్ కులాల అధికారి రాజ్ కుమార్, డిఎస్పీ రఘుచందర్, జిల్లా అధికారులు, సిబ్బంది, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాట ఇస్తే తప్పనిది కాంగ్రెస్ ప్రభుత్వం

- ప్రతి పేదకు సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 4 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం చారిత్రాత్మకమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం మంథని మండల కేంద్రంలోని శివ కిరణ్ గార్డెన్ లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జరిగిన సన్నబియ్యం ఉచిత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రేషన్ లబ్ధిదారులకు సన్నబియ్యం అందించి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని చొరవ తీసుకున్న దేశంలోనే మొదటి రాష్ట్రం మన తెలంగాణ అని తెలిపారు. గొప్ప మానవీయ పథకాన్ని ప్రారంభించి మంత్రులు, కార్పోరేషన్ చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు తినే సన్న బియ్యం నిరుపేదలకు అందిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రం అంతటా ఏప్రిల్ 1 నుండి పిడిఎస్ లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమయ్యిందని తెలిపారు గతంలో వినియోగదారుల ప్రాధాన్యత తక్కువ ఉన్న దొడ్డుబియ్యం పంపిణీ ఫలితంగా పునఃవిక్రయం మరియు మళ్లింపు చర్యలు జరిగేవని దాని వల్ల కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎక్కువగా సన్నబియ్యం ఇష్టపడుతారని, వినియోగం కూడా ఎక్కువగా ఉంటుంది కాబట్టి సన్నబియ్యం వినియోగాన్ని పెంచడానికి మరియు

2లో

### అర్హులైన ప్రతి పేదవారికి

## కొత్త రేషన్ కార్డులను అందిస్తాం

- ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్



**రామ కిష్టయ్య సంగన భట్ల**

అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను త్వరితగతిన అందజేసే విధంగా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమం లో భాగంగా ధర్మపురి పట్టణంలోని కమలాపూర్ చౌరస్తాలోని రేషన్ డీలరు షాపు నం.1 వద్ద డీలర్ టసయ్యద్ అలీ (నవాబ్)ఊ ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ లత తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అధికారులు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం లక్ష్మణ్ కుమార్ మీడియా ప్రతినిధుల తో మాట్లాడుతూ...ధర్మపురి మండలం లో 39 రేషన్ షాపులకు గాను 18వేల 5వందల 35 తెల్ల రేషన్ కార్డులు ఉండగా, 52వేల 7వందల 96 మంది లబ్ధిదారులకు 3వేల 3వందల 25.57 క్వింటాళ్ల సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందనీ, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియ చేస్తున్నా మని, అర్హులైన ప్రతి పేదవారికి

2లో

### ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా

## రాజ్యాంగ పరిరక్షణకు తూట్లు పొడుస్తున్న బిజెపి

- ప్రజాస్వామ్యాన్ని రక్షించండి, రాజ్యాంగాన్ని కాపాడండి
- గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలి
- గాగిరెడ్డిపల్లే పాదయాత్రలో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**చురకలు విలేఖరి చిగురుమామిడి ఏప్రిల్ 4 :** ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా రాజ్యాంగ పరిరక్షణకు తూట్లు పొడుస్తూ రాజ్యాంగాన్ని అపాహ్యాం చేసే విధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ వ్యవహరిస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నరాల రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెల్ల దొరల నుండి అహింస పద్ధతిలో పోరాడి స్వాతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ మన అందరికీ

2లో

## షెడ్యూల్ కులాల సమస్యలను పరిష్కరించాలి



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 4 :** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులకు రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్. అంబేద్కర్ చిత్రపటం అందించిన అనంతరం జగిత్యాల జిల్లాలో షెడ్యూల్ కులాల సమస్యలను, విన్నాపాలను వినతిపత్రం ద్వారా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు జగిత్యాల జిల్లా డిబిసీసిబి కో – ఆర్డినేటర్ నల్ల శ్యామ్ అందించారు. ఈ కార్యక్రమంలో చిత్తారి ప్రభాకర్, నర్ర రాజేందర్, నకుమల్ల నరేందర్, దేవయ్య, శేర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్‌కు ఎస్పీ ప్రశంసా



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 4 :** ఇటీవలే ధర్మపురి పుణ్య క్షేత్రంలో జరిగిన శ్రీ లక్ష్మి నృసింహ స్వామి బ్రహ్మోత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దిగ్విజయంగా పూర్తి చేసినందుకు ధర్మపురిలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మొగురం శంకర్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రశంసించారు. శుక్రవారం ఎస్పీ ప్రశంసా పత్రాన్ని అందించి శంకర్ ను అభినందించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 4 :** మృతురాలు ముదాం రాధమ్మ కుటుంబాన్ని మంత్రి శ్రీధర్ బాబు శుక్రవారం రాత్రి పరామర్శించారు. రాధమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే ఆమె కుమారుడు ముదాం కొమురయ్య మరియు ఆమె మనవడు సతీష్ లను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఆయన వెంట తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, మాజీ సర్పంచ్ ఆడెపాళ్ళ చంద్రయ్య, నాయకులు కిషన్ రెడ్డి, వడ్లకొండ శంకర్ ఉప్పు శ్రీనివాస్ ఉప్పు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవ కమిటీ నియామకం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 4 :** గొల్లపెల్లి మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్, ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీపీ నక్క శంకరయ్యను ఏకగ్రీవంగా ఉత్సవ కమిటీ కన్వీనర్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని మహనీయుల ఆశయాలను యావత్తు ప్రజానీకానికి తెలియ చేసేలా జయంతి వేడుకల్లో అందరూ భాగస్వాములు కావాలని తెలిపారు. గొల్లపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుండి దళిత బహుజన నాయకులు ఉత్సవ కమిటీలో పాల్గొన్నారు.

# మాట ఇస్తే తప్పనిది కాంగ్రెస్ ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి...**దొడ్డు బియ్యం రీ సైక్లింగ్ ను అరికట్టడానికి చౌక దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం ప్రారంభించినట్లు తెలిపారు. 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం దాదాపు రూ.2858 కోట్లు అవుతుందని అయినా నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వంలో రేషన్ డీలర్లు భాగస్వాములని, ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా సక్రమంగా పంపిణీ చేయాలని, మీ సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని, లబ్ధిదారులకు క్రమం తప్పకుండా సన్న బియ్యం ఇవ్వాలని సూచించారు.నిరుపేదలకు సన్నబియ్యం ఇచ్చేందుకు సన్నరకం ధాన్యానికి 2 వేల కోట్ల రూపాయలు బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. ప్రతి వ్యక్తికి 6 కిలోలు చొప్పున పంపిణీ చేస్తున్నామని నలుగురున్న కుటుంబానికి నెలకు దాదాపు 1400 రూపాయలు ఆదా జరుగుతున్నట్లు తెలిపారు.మంథని నియోజకవర్గంలో 41,045 మంది కార్డుదారులున్నారని ఈ పథకం అమలుతో 1,17,069 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుందని తెలిపారు.నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.రానున్న 15 రోజుల్లో ఇల్లు లేని నిరుపేదల జాబితా తయారు చేయాలని, అధికారులు అర్హులైన వారికి మంజూరు చేయాలని అన్నారు.నిలువ నీడలేని నిరుపేదలనే ఎంపిక చేయాలని, ఎలాంటి పైరవీలకు తావులేకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేయడానికి ఈ నెల 14 చివరి తేదీ అని తెలిపారు.మంజూరు ఉత్తర్వులు జారీ తదుపరి యూనిట్లు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుని ఆదాయ వనరులు సమకూర్చుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని అయి నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వేణు,పౌర సరఫరాల అధికారి, పౌర సరఫరాల డిఎం, మండల ప్రత్యేక అధికారి, డిఆర్డీఓ, పరిశ్రమల శాఖ జిఎం, మంథని డివిజన్ మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు. కె డి సి చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా

# రాజ్యాంగ పరిరక్షణకు తూట్లు పొడుస్తున్న బిజెపి

**మొదటి పేజీ తరువాయి...**స్ఫూర్తి ప్రదాత అని,భారతదేశ ప్రజలకు ఏం ఇబ్బంది కలగకుండా ఉండడానికి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాలకు స్వాతంత్ర ఫలాలు అందాలంటే రాజ్యాంగం రక్షించబడాల న్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా మహాత్మా గాంధీని స్మరించుకుంటూ జై బాపు, రాజ్యాంగాన్ని రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.ఎస్సీ వర్గీకరణ చేసాం,బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేశాం వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపు నిచ్చారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటు న్నామని గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తితే తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ విజయవంతంగా ముందుకు సాగుతుందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు.నవాబుపేట గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ మండల ఇన్చార్జ్ గడ్డం విలాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్,వంగరమల్లేశం ,మాజీసింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్,గ్రామ శాఖల అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,నరాల రాజయ్య,పూదరి వేణు గౌడ్,వడియాల సుధాకర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందెమేకల పరశురాములు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్,మాజీ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు దొబ్బల భిక్షపతి,అందె సురేష్,బోయిని నరేష్,బోయిని వంశీకృష్ణ,గట్టు ప్రశాంత్,పోటు మల్లారెడ్డి,బొమ్మగాని పరశురాములు,కలవల రాజేశ్వర్ రెడ్డి,దారవేణి మొండయ్య, దయ్యాల సమ్మయ్య, బొమ్మగాని వెంకటేశం, కొక్కిస రాజు,సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, బొమ్మగాని రాజు గౌడ్,గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతి పేదవారికి

# కొత్త రేషన్ కార్డులను అందిస్తాం



**మొదటి పేజీ తరువాయి...**కొత్త రేషన్ కార్డులను కూడా త్వరితగతిన అందజేసే విధంగా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలకులు దరఖాస్తు చేసుకున్న పేదవారికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారా వారి గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పాలని, పేద ప్రజలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేసే ఆలోచన చేశారా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతునాదని, సన్న బియ్యాన్ని తీసుకుంటున్న ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియ జేస్తున్నామని, పేద వారికి పంపిణీ చేసే సన్న బియ్యం విషయంలో అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని, అదే విధంగా రేషన్ డీలర్లు కూడా 5వేల రూపాయల గౌరవ వేతనం, బియ్యం సరఫరాలో తరుగు, హమాలీ ఖర్చులు వంటి కొన్ని సమస్యలను తమ దృష్టికి రాకుండా చూసుకోవాలని సూచించారు. డీలర్ల సమస్యలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని, కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 6 యేండ్లలోపు వారిని అంగన్వాడీల్లో చేర్పించాలి

### -శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 4 :** ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తల్లిదండ్రులకు సూచించారు.తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో చదువుతోపాటు ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తారని అన్నారు. నూతన సిలబస్ తో, ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లతో అంగన్వాడీల్లో బోధిస్తున్నామని అన్నారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువుతో ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీల్లో శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. పిల్లలందరిని అంగన్వాడీలకు పంపించాలని సూచించారు.ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పర్లపెల్లి గ్రామంలోని మహిళలందరూ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. ఇదివరకే ఈ గ్రామంలో రెండు సార్లు మెడికల్ క్యాంపులు నిర్వహించామని, వచ్చే నెలలో మరో సారి క్యాంపు ఏర్పాటు చేస్తామని అన్నారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు కూడా ఇక్కడ ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్ష ద్వారా ప్రమాదకరమైన వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చని తెలిపారు.అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ మహిళలు, పిల్లలకు ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలు, సేవల గురించి శుక్రవారం సభలో తెలియజేస్తామని అన్నారు. మహిళలు తమ సమస్యలను ఈ సభలో అధికారుల దృష్టికి తీసుకురావచ్చని అన్నారు. శుక్రవారం సభ ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని పేర్కొన్నారు.గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, సిడిపిఓ శ్రీమతి పాల్గొన్నారు.

# పేరుకే సన్నబియ్యం పంపిణి కార్యక్రమం

**-బిజెపి మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 4 :** పేరుకే సన్నబియ్యం పంపిణి కార్యక్రమం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తుదని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు బాయి లింగరెడ్డి అన్నారు. శుక్రవారం అయన మాట్లాడుతు పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణి కార్యక్రమం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం తుతు మంత్రంగా పంపిణి చేసిందని అన్నారు. సగానికి పైగా లబ్ధిదారులకు పంపిణి జరగలేదని కాంగ్రెస్ నాయకులు ఫోటోలకోసమే చేసినట్లు ఉందని పూర్తి స్థాయి లో సన్నబియ్యని ప్రతి లబ్దిదారుని అందిచాలని, ప్రధాన మంత్రి అన్న గారి యోజన ద్వారా గత 6 సంవత్సరలుగా పేదలకు ఉచితంగా రేషన్ బియ్యంని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కరోనా కష్టం కాలం నుండి ఉచిత%శీ% పంపిణి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక హామీ కూడా నెరవేర్చలేదని అన్ని పథకాలు సగం సగం చేస్తుందని, రైతు ఋణ మాఫీ, ఇందిరమ్మ ఇల్లు, రైతు బందు రేషన్ కార్డు, ప్రతి మహిళా కు 2500 ఇస్తామని ఇవ్వకుండా ఇలా ప్రతి హామీ అమలు చేయకుండా పబ్బ కడుతు వున్నారన్నరు. స్థానిక ఎన్నికల కాంగ్రెస్ ప్రభుత్వంనికి తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండపల్లిలో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర

**-పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 4 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రం నుండి రాజా రాంపల్లి వరకు శుక్రవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను మండల కాంగ్రెస్ అధ్యక్షులు టి, శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమా ర్,ఇంచార్జి రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ లు ముఖ్య అతి థులుగా పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ పట్ల బీజేపీ జాతీయ నేత, కేంద్ర మంత్రి అమితాషా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. దీనికి నిరసనగా ఏఐసిసి,టిపి సిసి పిలుపు మేరకు ఈ పాద యాత్ర చేపట్టడం జరిగిందని, రాజ్యాంగ పరిరక్షణ కోసం గల్లీ నుండి ఢిల్లీదాకా ఈ పాదయాత్ర కొనసాగి స్తామని తెలిపారు.అనంతరం ఎండపెల్లి మండల కేంద్రానికి చెందిన శరణ్య ఫుడ్ బాల్ పోటీలో జాతీయ స్థాయి లో సెలెక్ట్ అయిన సందర్భంగా మండల పార్టీ కార్యక్రమంలో శరణ్యను సన్మానించి అభినందించారు. ఆర్థికంగా ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షల కనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన

**-రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణి చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 4 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని శుక్రవారం ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మారం మండలం కటికెనపల్లి, మేడారం గ్రామాల్లో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ గత 10 సంవత్సరాల బి ఆర్ ఎస్ ఆరాచక పాలనకు చరమగీతం పాడి ప్రజలు ఏ మార్పునైతే కోరి కాంగ్రెస్ కు పట్టం కట్టారో అదే విదంగా ప్రజల ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగుతుందని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్ పేర్కొన్నారు. అందరిలాగే పేద ప్రజలు సన్న రకం బియ్యం తినాలనే ఉద్దేశం తోనే రేషన్ షాపులద్వారాదొడ్డు బియ్యానికి బదులు సన్న రకం బియ్యం పంపిణికి సీఎం శ్రీకారం చుట్టారన్నారు.ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం అందజెస్తారని అడ్లూరి తెలిపారు.పేదలకుసన్నబియ్యం అందిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తుందని, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 లకు గ్యాస్, మహిళలకు ఉచితబస్సుప్రయా ణం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం సన్నబియ్యం కాదు కదా కనీసం రేషన్ కార్డులు అందించలేదని అడ్లూరి ఆరోపించారు. తాను నియో జకవర్గంలో ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ డబ్బుల మోసం

**-ఆవేదనతో విశ్రాంత ఉద్యోగి మృతి**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 4 :** ఇంటికెదురు వ్యక్తి పెన్షన్ డబ్బులు మోసం చేశాడని ఆవేదనతో ఓ వృద్ధుడి మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లో చోటుచేసుకుంది. నక్క లక్ష్మణ్ జగిత్యాల ఎస్సారెస్పీ శాఖలో 2011 లో అటెండర్గా రిటైర్డ్ అయ్యారు. ప్రతి నెల 2018 వరకు రూ. 20 వేల పెన్షన్ అందుకుంటున్నాడు. 2018 నుండి 2024 నడుమ రూ. 46 వేల వరకు పెన్షన్ పెరిగింది. దీన్ని ఆసరాగా చేసుకున్న ఇంటి పక్కన గల యువకుడు తిరుపతి తన ఫోన్ నంబర్ ను రిటైర్డ్ ఉద్యోగి లక్ష్మన్ అకౌంట్ కు లింక్ చేశారు. ఈ మేరకు పెరిగిన పెన్షన్ విషయాన్ని దాచిన తిరుపతి యూపీఐ ద్వారా దాదాపు ఏడు సంవత్సరాలుగా ప్రతి నెలా రూ.26 వేల చొప్పున రూ. 18 లక్షల డ్రా చేసినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. మోసం చేసిన వ్యక్తి పై గతంలోనే కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం తో స్థానిక పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో గురువారం రాత్రి తీవ్ర ఆవేదనతో ఏడుస్తూ లక్ష్మణ్ పడుకున్నాడని, నిద్రలోనే ప్రాణాలు కోల్పోయాడని తిరుపతి ఇంటి ముందు బంధువులు ఆందోళనకు దిగారు.

## మున్సిపల్ కమిషనర్‌ని సన్మానించిన ఆఫీస్ సిబ్బంది



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి,ఏప్రిల్ 4 :** 2024-25 ఆర్థిక సంవత్సరం యొక్క ఆస్తిపన్నువసూలులో 88.83%శాతం ఆస్తి పన్ను వసూలు చేసి కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, శ్రీమతి టీ క్ శ్రీదేవి చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్ ని ఈరోజు మున్సిపల్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ రెవెన్యూ కలెక్షన్ టీం మెంబెర్స్ ని అభినందిస్తూ పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించడం వలన మన మెట్ పల్లి మున్సిపాలిటీకి అవార్డు లభించిందని, అలాగే బిల్ కలెక్టర్లు పన్నులు వసూలు చేసి రాష్ట్ర స్థాయిలో మన మెట్ పల్లి మున్సిపాలిటీ ప్రత్యేకత చాటారని సిబ్బందిని కొనియాడారు. రాబోవు రోజుల్లో ఇలాగే పనిచేసి ముందంజలో ఉండాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో కమిషనర్ టీ. మోహన్, మేనేజర్ శ్రీమతి వెంకటలక్ష్మి, రెవెన్యూ ఆఫీసర్ మీర్జా అజ్మతుల్లా బెగ్ గారు, ఆర్. ఐ లు అక్షయ్, రాజేందర్, ఏ తో జ్ ఏ ఓ రమేష్, ఐ సి శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,సీనియర్అసిస్టెంట్లు,బిల్ కలెక్టర్లు మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీలో గర్భిణీలకు శ్రీమంతం



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , ఏప్రిల్ 4 :** పట్టణంలోని 12వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంత కార్యక్రమం నిర్వహించగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహ్మద్ షాఖీర్ సిద్ధికి పాల్గొని గర్భిణీలకు ఫలహారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీల ఆరోగ్యం కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ ప్రతిభ, టీచర్ గంగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ మోహన్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , ఏప్రిల్ 4 :** తెలంగాణ రాష్ట్రంలో ఆస్తి పన్నుల వసూల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన మొదటి 10 మున్సిపాలిటీలలో మెట్ పల్లి మున్సిపాలిటీకి అవార్డు, ప్రశంసా పత్రం లభించింది. ఇందుకుగాను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశాల మేరకు మెట్ పల్లి టౌన్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ ని ఆస్తి పన్నుల విషయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు వారిని సన్మానించడం జరిగింది. అంతేకాకుండా ఇకనుండి మెట్ పల్లి మున్సిపాలిటీ అన్ని రంగాలలో ఇటు రాష్ట్రంలో మరియు కేంద్రంలో కూడా వివిధ కార్యక్రమాలలో ముందుంచే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు ఉంటాయని జెట్టి లక్ష్మణ్ తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు పుల్లూరి వెంకటేష్, సేవదల్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్, సాయిరెడ్డి,రమేష్, మ హేష్,మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జగిత్యాల పట్టణాభివృద్ధికి సహకరించండి

**-కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శికి వినతి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 4 :** జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత జగిత్యాల పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, పట్టణాభి వృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరుతూ శుక్రవారం నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ లు ఢిల్లీలో కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణశాఖ కార్యదర్శి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత నలువైపులా శరవేగం విస్తరిస్తుందని,జగిత్యాల పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మురుగు నీటి శుద్ధి ప్లాంట్ అవసరమని, దీనికి రూ.400 కోట్ల అంచనాతో అధికారులు డిపిఆర్ తయారు చేశారన్నారు. యూఐడిఎఫ్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ఎపి సీవరేజ్ ప్లాంట్కు నిధులు మంజూరు చేయాలని, తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఇప్పటికే ప్రతిపాదనలు పంపించామని, వెంటనే నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయాలని కోరారు, నిధుల మంజూరుకు కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణశాఖ కార్యదర్శి శ్రీనివాస్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యేడా. సంజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనాపాల్ సూర్యనారాయణ గుప్తా, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, బిజెపి.నాయకులు మోరపల్లి సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల ఫిర్యాదులపై విచారణలు



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 4 :** వయో వృద్ధులను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కు వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు ఆర్డీవో అదేశాల మేరకు శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ విచారణలు నిర్వహించారు. మల్యాల మండలం పోతారం గ్రామానికి చెందిన నిమ్మ నర్సయ్య, ఎండపల్లి మండలం అంబారి పేట్ గ్రామానికి చెందిన జిల్లెల మల్లమ్మ ,గొల్లపల్లి మండల కేంద్రానికి ఈడగోటి రాజయ్య , సారంగాపూర్ మండల కేంద్రానికి ఏలూరి మల్లవ్వల తదితర ,వివిధ మండలాల గ్రామాల ఫిర్యాదు దారుల కుమారులను,కూతుర్లను, కోడళ్లను,అల్లుళ్ళను , మనుమలను, మనుమ రాళ్లను విచారించారు. విచారణలకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారి కుమారులకు,కోడళ్లకు, కూతుర్లకు,అల్లుళ్ళకు 2007 సంరక్షణ చట్టం,నియమావళి 2011 , సెక్షన్ 24 పై సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేశారు.ఆ తల్లిదండ్రుల పక్షాన సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ వాదనలు విని పిస్తూ వారికి వృద్ధుల సంరక్షణ చట్టం కింద న్యాయం చేయాలని కోరారు. జగిత్యాల మండలం ధర్మారం గ్రామానికి చెందిన దండిగే లక్ష్మీ అనే వృద్ధ తల్లిని,తండ్రి బాలమల్లు ను పోషించకుండా కొడుతూ, చంపుతనని బెదిరింపులకి గురిచేస్తున్న వారి పెద్ద కొడుకు పై జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్లో సెక్షన్ 24 ప్రకారము ఎఫ్.ఐ.ఆర్. నెంబర్.340/2024 తేదీ.29-7-2024 ద్వారా క్రిమినల్ కేసు నమోదు అయిందని,అలాగే జగిత్యాల డివిజన్ లో ఒక కుమారునికి 6 మాసాల జైలు శిక్షతో పాటు జరిమాన ఆర్డీవో విధించిన విషయాన్ని వివరిస్తూ హరి ఆశోక్ కుమార్ ఆ కొడుకులకు, కోడళ్లకు, కూతుర్లకు,మనుమలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. విచారణకు హాజరు కాని వారిపై చట్టపర చర్యలు ఉంటాయని ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ హెచ్చరించారు.ఈ విచారణలో తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, కౌన్సెలింగ్ అసిస్టెంట్స్ వెల్ముల ప్రకాష్ రావు,గౌరిశెట్టి విశ్వనాథం, ఎఫ్.ఆర్.ఓ. కొండయ్య ,వృద్ధుల సంరక్షణ విభాగం సహాయకురాలు పద్మజ , తదితరులున్నారు.

# పేదల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం


**-సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 4 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తుందని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ లత తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని, ధర్మపురి మండలంలో 39 రేషన్ షాపులకు గాను 18వేల 5వందల 35 తెల్ల రేషన్ కార్డులు ఉండగా 52వేల 7వందల 96 మంది లబ్ధిదారులకు 3వేల 3వందల 25.57 క్వింటాళ్ల సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పేదలకు సన్న బియ్యం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను కూడా త్వరితగతిన అందజేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుం టామని ,పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బిఆర్ఎస్ ప్రభుత్వము కనీసం పేదలకు రేషన్ కార్డు లు ఇవ్వలేక పోయిందని, ఆరోపించారు.దరఖాస్తు చేసుకున్న పేదవారికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500లకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసామని పేర్కొన్నారు.పేదలు ధనికులు తినే సన్న బియ్యం తినాలని ప్రభుత్వం అన్ని సన్న బియ్యం అందిస్తుందన్నారు.పెద వారికి పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణీ విషయంలో అధికారులు పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని,అదే విధంగా రేషన్ డీలర్లు కూడా 5వేల రూపాయల గౌరవ వేతనం, బియ్యం సరఫరాలో తరుగు,హమాలీ ఖర్చులు వంటి కొన్ని సమస్యలను మా దృష్టికి తీసుకు వచ్చారు.వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని, కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ మధుసూదన్, డిఎస్ఓ జితేం దర్ రెడ్డి,డిఎం జితేందర్ ప్రసాద్, తహ శీల్దార్ కృష్ణ చైతన్య,అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితునికి ఎల్ఓసి అందజేత




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 4 :** జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలం కొండాపూర్ కు చెందిన ఎనగందుల మనోజ్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా సర్జరీ అవసరం కోసం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ రూ 50,వేల ఎల్ ఓ సి ని శుక్రవారం అందజేశారు.మూడు సార్లు ఎల్ ఓ సి అందించి ఆదుకొన్నవిప్ అడ్లూరి తోపాటు పిసిసిమెంబర్ మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులుతాటిపర్తి శైలేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 4 :** వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మెట్పల్లి మర్కజే ఇంతిజామీ కమిటి అధ్యక్షుడు అక్తర్ జానీ ఆధ్వర్యంలో నాయకులు ఆర్డివో శ్రీనివాస్కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో సవరణలు చేస్తూ పార్లమెంట్లో బిల్లులో ఆమోదించిందని, ఈ బిల్లు మైనార్టీల హక్కులకు భంగం కల్గించేలా ఉందని. వర్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, ప్రభుత్వం స్పందించి వెంటనే బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మర్కజే ఇంతిజామీ కమిటి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలను వేధిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

**-ప్రధానోపాధ్యాయున్ని పై పోక్సో కేసు నమోదు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 4 :** జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.గంగా రెడ్డి విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సింది పోయి వారితో వికృత చేష్టలు చేస్తూ విద్యార్థినిలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. శుక్రవారం సదరు విద్యార్థినిలు, వారి తల్లిదండ్రులు జిల్లా విద్యాధికారిని కలిసి తమ గోడు వెల్లబోసుకున్నారు. పాఠశాలలో విద్యార్థినిలతో అసభ్యంగా మాట్లాడుతూ, వారి కులాలు తెలుసుకొని, కులాల పేరుతో దూషిస్తున్నాడని, విద్యార్థినిలను లైగింకంగావేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని జిల్లా విద్యాధికారిని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

ప్రధానోపాధ్యాయున్ని పై పోక్సో కేసు నమోదు....

జగిత్యాల రూరల్ మండలం కల్లెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు జగిత్యాల రూరల్ సీఐ వై. కృష్ణారెడ్డి, ఎస్ఐ సధాకర్ లు తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, లైంగికంగా వేధిస్తున్నాడని, కులం పేరుతో దూషిస్తున్నాడని విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**-ఎన్పీడీసీఎల్ పెద్దపల్లి జిల్లా ఎస్ఈ మాధవరావు**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 4 :** సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పెద్దపల్లి జిల్లా ఎన్ పి డి సి ఎల్ సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ మాధవరావు అన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా విద్యుత్ ఉద్యోగులు తమ విధి నిర్వహణతో పాటుగా సమాజ సేవలోనూ ముందుంటున్నారని పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కె



.మాధవరావు తెలిపారు. ఉద్యోగులు ప్రతి నెల తమ జీతంలో నుంచి సమర్ధవం తంగా నిర్వహిస్తున్న స్ఫూర్తి మానసిక వికలాంగుల స్వచంద సంస్థ పెద్దపల్లి కు రూ .20000/- ఆర్థిక విరాళాన్ని అందిస్తు న్నామని పేర్కొన్నారు. ప్రతి నెల ఈ విరాళం వారి ఖాతాకు నేరుగా జమ చేయూట ద్వారా మానసిక వికలాం గులకు, వృద్దులకు,అనాధలకు, వితంతు వులకు మొదలగు వారికి చేతనైన సహాయం అందిస్తున్నా మని అన్నారు. సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రోత్స హంతో స్వచ్ఛం దంగా ప్రతి ఒక్క ఉద్యోగి ముందుకు వచ్చి వీలైనంత సహాయం అందించడం ఎంతో సంతృప్తి ఇస్తుందని చెప్పారు. ప్రతినెల వారిని ఆర్థికంగా ఆదుకోవడం వలన వారికి ఎంతో కొంత మేరకు సహాయం అందుతున్నట్లు పేర్కొన్నారు .విద్యుత్ ఉద్యోగులుగా ప్రతి ఇంట్లో వెలుగుల ప్రసారం అంది స్తున్నట్లు సహాయాన్ని ఆశిస్తున్నటు వంటి వారి జీవితాల్లో కూడా వెలుగులు నింపుతు న్నామని సంతోషం వ్యక్తం చేశారు. మా వంతుగా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలనే సంకల్పంతో చేస్తున్న ఈ మంచి ప్రయ త్నం, భవిషత్తుతరాలకు స్ఫూర్తిదాయ కంగా మారుతుందని నమ్ముతున్నామన్నారు.

# ఉద్యమకారుల ప్లీనరీ సమావేశాలకు హాజరుకండి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 4 :** మంథని లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఆనంతరం సాంబయ్య మాట్లాడుతూ సికింద్రాబాద్ సీతాఫల్ మండి లో ఈ నెల 21న జరిగే ప్లీనరీ సమావేశానికి రాష్ట్ర కమిటి పిలుపు నివ్వడం జరిగిందని, అందుకని మంథని మండల ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని అలాగే సహాయ సహకారాలు అందించగలరని మండల కమిటి నిర్ణయించడం జరిగింది. సమావేశానికి హాజరై తమ యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్, డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు కండల సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, మంథని మండల మహిళ అధ్యక్షురాలు మబ్బు ఓదమ్మ, రాష్ట్ర



మహిళా కార్యదర్శిలు ముస్కె ఈశ్వరమ్మ, అక్కపాక లక్ష్మి, తెలంగాణ ఉద్యమకారులు మంథని సంపత్, పల్లె రాజయ్య, తాటి బుచ్చయ్య గౌడ్, ముసుకుల ప్రభాకర్ రెడ్డి, మిర్యాల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువ వికాసం సరే పాత బకాయిల సంగతి ఏంది

**-రిజెక్ట్ చేసిన లబ్ధిదారులకు సబ్సిడీ విడుదల చేయాలి**
**-బీఎస్పీ మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 04 :** గత 2020-21 వ సంవత్సరం వార్షిక సంవత్సరం నుంచి వీర్నపల్లి మండల వ్యాప్తంగా పెండింగు లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ , ట్రైకార్ నిధులు విడుదల చేయాలని బీఎస్పీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ



మని చెప్పుకుంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీ లను పట్టించుకున్న దాఖలే లేవన్నారు. గత ప్రభుత్వం మీద కక్ష గట్టినట్టు అప్పటి లబ్ధిదారులకు మొండి చెయ్యి చూపడం సరి అయినది కాదు అన్నారు. ఒక వైపు ప్రజా సంక్షేమం అంటూనే ప్రజలకు ఒరగ బెట్టింది ఏమి లేదు అన్నారు. గత ప్రభుత్వం దగా చేస్తే ఈ ప్రభుత్వం అయినా న్యాయం చేస్తాదేమో అనుకుంటే ఇంకా దగా చేసింది అన్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరం నుంచి వివిధ కార్పొరేషన్ల ద్వారా గ్రౌండింగ్ పూర్తి చేసి వారికి నియామక పత్రాలు జారీ చేశారు. అటు వైపు బ్యాంక్ వారు కూడా కన్సెంట్ లెటర్ ఇచ్చారు. ప్రస్తుతము అన్ని రకాల కోర్పోరేషన్లు కలిపి తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం ఒకవైపు ఆహ్వానించ దగ్గదే అయినప్పటికీ పాత బకాయిల ఉన్న వారి యొక్క అప్లికేషన్లు రిజెక్ట్ చేయడం సరికాదు అని అన్నారు. కావునా వెంటనే బకాయిలు విడుదల చేసి నిరుద్యోగ యువతను ఆదుకో వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజక వర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, గిరిజన నాయకుడు బానోత్ ప్రవీణ్ నాయక్, గుంటుకు రవి, మాట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**-ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 4 :** భారత రాష్ట్ర సమితి 25 ఏళ్ల రజతోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని హుస్నాబాద్



మాజీ శాసనసభ్యుడు వి. సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సత్య సాయి గార్డెన్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద ఈనెల 27 న జరగబోయే భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది ఎల్కతుర్తి మండలం కేంద్రం నుండి అన్ని గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభకు తరలి రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు సభ కోసం భూములు ఇచ్చిన చింతలపల్లి ఎల్కతుర్తి రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చలివేంద్రం ఏర్పాటు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 04 :** లయన్స్ క్లబ్ ఆఫ్ ఎల్లారెడ్డిపేట ఆధ్వర్యంలో రాచర్ల గొల్లపల్లి బస్టాండులో చలివేంద్రం ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోట సతీష్ కుమార్, మాట్లాడుతూ తన తాతగారైన కోట మల్లయ్య జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం గొల్లపల్లి బస్టాండులో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, శుక్రవారం మొదటి రోజు దాహార్తులకు చల్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, నాయకులు బండారి బాల్రెడ్డి, గుడ్ల శ్రీనివాస్,లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కోట సతీష్ కుమార్, సెక్రటరీ నాయన భాస్కర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ పయ్యావుల రామచంద్రం, లయన్స్ క్లబ్ బాధ్యులు, నంది కిషన్, సద్ది లక్ష్మారెడ్డి, వంగల రవీందర్, చేపూరి రాజేశం, కొలనూరి శంకర్,రావుల మల్లారెడ్డి, రావుల ముత్యంరెడ్డి, పాటి దేవయ్య, గొర్రె మల్లేష్, పెంజర్ల దేవయ్య,పెంజర్ల రవి,మొదలగువారు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కి జిల్లా అధ్యక్షులు గోపన్నకు కృతజ్ఞతలు తెలిపిన బిజెపి నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 04 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆకుల రమేష్ తల్లి వజ్రమ్మగారికి ఆక్సిజన్ లెవెల్స్ తగ్గడంతో ఇబ్బంది పడుతున్న ఆమెకు సంజీవని అందించిన కేంద్ర సహాయ హెూం శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ కు, బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి వేణి గోపికి బిజెపి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు దాసరి గణేష్, పిట్ల శ్రీశైలం,నంది నరేష్, కిరణ్ నాయక్,చెపూరి మధు,శాగ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఫ్రీ స్కూల్ మేళ



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 04 :** వీణవంక మండల కేంద్రతో పాటు పలు గ్రామంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రాలలో ఫ్రీ స్కూల్ మేళను శుక్రవార సభను అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భిణి తలలు ప్రభుత్వం అందించే సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీణవంక అంగన్వాడి టీచర్ అన్నపూర్ణ గర్భిణి తల్లులు తదితరులు పాల్గొన్నారు.


# యాసంగి సీజన్‌లో పదిహేడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 04 : ఎల్లారెడ్డిపేట మండలం లోని సెర్ప్(ఐకెపి) గ్రామీణ పేదరిక నిర్మూలన సమస్త కావేరి మండల సమైక్య ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంతకు ముందు తొమ్మిది వరి ధాన్యం కొనుగులు కేంద్రాలు ఉండేవి ఈ యాసంగి సీజన్ లో పదిహేడు కొనుగోలు కేంద్రాలు కొత్తగా ఏర్పాటు చేస్తున్నారు. మండలం లో మొత్తం ఇరవై ఆరు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. మండలంలో ఏపియం వెంకటాపూర్ 1,వెంకటాపూర్ 2,అగ్రహారం,హరిదష్ నగర్ గ్రామాలను సందర్శించడం జరిగింది అన్ని కొనుగోలు కేంద్రాలకు విఓఏలు సెంటర్ ఇంచార్జి గా ఉంటారు.అలాగే కొనుగోలు కేంద్రాలు ప్రారభించుకో వడానికి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సీసీ లకు,విఓఏలకు సూచించడం జరిగింది.మరియు కావేరి మండల సమాఖ్య కార్యాలయంకి స్త్రీనిది రిజినల్ మేనేజర్ భూకైలేష్ రావడం జరిగింది సీసీలకు, కంప్యూటర్ ఆపరేటర్ కు, మండల సమాఖ్య అకౌంటెంట్ కు లోన్ ప్రమాద భీమా క్లెయిమ్స్ అప్లోడ్ చేసే విధానం గురించి వివరించడం జరిగింది.మండలంలో పదిహేను క్లెయిమ్స్ ఉన్నవి వాటి గురించి ఆర్.యం. వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సీసీలు,స్త్రీనిది మేనేజర్ ఉన్నారు.

# రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్‌ను కలిసిన మాజీ నక్సలైట్ రవి

**-ఐదేకరాల భూమి, మూడు లక్షలు ప్రకటించిన రివార్డ్ ఇప్పించండి**



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 04 : జనజీవన స్రవంతిలో కలిసిన నక్సలైట్లకు అప్పటి ప్రభుత్వం పునరావాసం కింద 5 ఎకరాల భూమి, 3 లక్షల నగదు ఇస్తామని రివర్డ్ ప్రకటించడంతో దానికి ఆకర్షితుడనై తేది: 09-01-2003 రోజున అప్పటి వరంగల్ ఐజి గారి సమక్షంలో లొంగిపోవడం జరిగిందని వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన మాజీ పీపుల్స్ వార్ నక్సలైటు గుంటుకు రవి (అలియాస్) అశోక్ తండ్రి ఎల్లయ్య, తెలిపారు.ఎస్సీ(మాదిగ) కులానికి చెందిన రవి. 1998 నుండి 2003 వరకు పీపుల్స్ వార్ దళం (ఎల్ జిఎఫ్) ఏరియా మద్దిమల్ల సిర్సోగా వివిధ హోదా ల్లో పనిచేశాను. 2003 సంవత్సరంలో జనజీవన స్రవంతిలో కలిసి ప్రభుత్వానికి లొంగిపోయాను ప్రభుత్వం ప్రకటించిన రివర్డ్లు తనకు పోలీస్ శాఖ వారు అనుమతించారు కానీ అప్పటి నుండి నేటి వరకు జిల్లా కలెక్టర్ కార్యాలము ప్రభుత్వ అధికారుల చుట్టు తిరుగుతున్న ఇవ్వలేదు. నాకు ఎలాంటి భూమి, ఇల్లు లేక చాల దీనమైన పరిస్థితులల్లో జీవస్తున్నాను.తన యందు దయతలచి ఫైల్ను పరిశీలించి ప్రకటించినటువంటి రివర్డ్ ను ఇప్పించాలని ఆయన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ ను కలిసిన మాజీ నక్సలైట్ రవి విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా వేణుగోపాలస్వామి కళ్యాణం



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 04 : ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణం ఘనంగా శుక్రవారం రోజున నిర్వహిం చారు.ఆలయ అర్చకుడు బుగ్గ వాసు శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు రాచర్ల రఘురామ శర్మ, బుగ్గ కృష్ణమూర్తి శర్మ,నరహరి శర్మ, రవీందర్ శర్మ,రము శర్మ, బుగ్గ ఆంజనేయులు శర్మ , బుగ్గ శ్రీనివాస్, నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం గరుడ రథాన్ని పురవీధుల గుండా మంగళ హారతులతో కన్నుల పండుగ ఊరేగించారు. మహిళలు మంగళ హారతులతో అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. భజన పాటలతో స్వామివారి రథాన్ని ఊరేగించారు.స్వామి వారి కళ్యాణం లో మహిళలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.కళ్యాణ అనంతరం కొండ ఆంజనేయులు గౌడ్ రమాదేవి దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంకాలం అంగరంగ వైభవంగా మంగళ హారతులతో,భజన పాటల నడుమ స్వామివారిని రథంపై పురవీధుల గుండా ఊరేగించారు. చిన్నారుల నృత్యలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ స్వామి, కోట సతీష్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కొండ రమేష్ గౌడ్ నాయకులు బండారి బాల్రెడ్డి, గుడ్ల శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీను పందుల సుధాకర్ గౌడ్, మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండాడి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఏప్రిల్ 6 నుండి 12 వరకు

**-బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు**



చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 4 : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల లో భాగంగా ఈనెల 6 నుండి 12 వరకు కరీంనగర్ బిజెపి శ్రేణులు చేపట్టాల్సిన 9 అభియాన్ ప్రోగ్రాం వివరాలను తెలియజేస్తూ మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు శుక్రవారం రోజున ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున జిల్లాలోని అన్ని పార్టీ కార్యాలయాల్లో , (మండలాలు, గ్రామాలు, పోలింగ్ బూత్ కేంద్రాలు ) కార్యకర్తల ఇళ్లలో పార్టీ జెండాను ఎగురవేసి, ఫోటోలు సెల్ఫీలు సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు. 6 నుండి 12వ తేదీ వరకు పార్టీ సూచించిన 9 అభియాన్ కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టాలన్నారు. 1)దేవాలయం ,ఆస్పత్రులు, పాఠశాలలు లేదా వీధులలో స్వచ్ఛత అభియాన్ .2) వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలకు చెందిన పదిమంది లబ్ధిదారుల నివాసాలను సందర్శించి , సంభాషించడం, 3) అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, పశు వైద్యశాల , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పంచాయతీ కార్యాలయం లేదా ఏదైనా ఇతర ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించడం 4) సరస్సులు, చెరువులు, కుంటలు వంటి నీటి వనరుల్లో పరిశుభ్రత కార్యక్రమాలు 5) బిజెపి జెండాలు పట్టుకుని పార్టీ కార్యకర్తలతో కలిసి అన్ని వీధుల్లో ఊరేగింపు 6) కుల పెద్దల ఇళ్ళ సందర్శన 7) సీనియర్ బిజెపి కార్యకర్తలు, ఎమర్జెన్సీ కాలంలో అరెస్ట్ అయిన వాళ్లకు, కర సేవకులకు సన్మానాలు 8) బూత్ కమిటీ సమావేశం 9) గ్రామస్తులు లేదా బస్తీ వాసులతో సాయంత్రం రచ్చబండ కార్యక్రమాలు చేపట్టాలని ఇట్టి ప్రకటన ద్వారా సంకినేని వెంకటేశ్వరరావు సూచించారు.

## కొత్త రేషన్ కార్డులు జారీ ఎప్పుడో.. సిఎం రేవంత్ రెడ్డి చెప్పాలి

**-బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్**



చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 04 : సన్న బియ్యం పేరుతో ఫోటోలకు ఫోజులు తప్ప ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతకాని కాంగ్రెస్ సర్కార్ అని అన్నారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇంతవరకు కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేని చేతకానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ఈరోజు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని మాట్లాడడం విడ్డూరంగా ఉంది మీరు రేషన్ కార్డులు ఇవ్వలేదు బియ్యం ఎట్లా ఇస్తారు?.ప్రజాపాలనని నాలుగు సార్లు ప్రజల్ని ముప్పు తిప్పలు పెట్టి కాగితాల మీద సంతకాలు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం, పింఛన్ ఇస్తాం, రేషన్ కార్డు ఇస్తామని చెప్పి ఈరోజు ఒకటి కూడా నెరవేర్చని చేతగాని ప్రభుత్వం.మార్చి 31 లోపు రైతు భరోసా మొత్తం ఎస్తా అని మాట తప్పిన రేవంత్ రెడ్డి తక్షణమే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 450 పైగా రైతులు ఆత్మహత్య చేసుకుంట ఉంటే ఒక్క రైతు కుటుంబాన్ని కూడా రేవంత్ సర్కార్ పలకరించే పరిస్థితి లేకపోవడం దుర్మార్గం అని అన్నారు.తక్షణమే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాము విజయ్ అనిల్ అరవింద్ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం ఆత్మీయ పరామర్శ



చురకలు ప్రతినిధి కమాన్ పూర్, ఏప్రిల్ 4 : మంథని మండలం గుంజపడుగు గ్రామపంచాయతీ పరిధిలోని పద్మశాలి వాడకు చెందిన అరిసెన పల్లి శ్రీనివాస్, కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెల్సిన తన చిన్ననాటి మిత్రుడు, సుంకు రామ్ చందర్ శు క్రవారం గుంజపడుగు లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి 50000/- (యాభై వేల రూపాయల) ఆర్థిక సాయం అందించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈకార్యక్రమంలో సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి, సుంకు వెంకటేశ్వర్లు, రమేష్, సదాశివ్, రాజశేఖర్, జగన్, శ్రీనివాస్, ప్రసాద్, కిరణ్, సురేష్, రబ్బానీ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 టాపర్ కన్నం హరిణిని అభినందించిన ఉపాధ్యాయులు



చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 4 : గ్రూప్ వన్ ఫలితాలలో 55వ ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్ గా సెలెక్ట్ అయిన కరీంనగర్ పట్టణం 17వ డివిజన్ విద్యానగర్ కు చెందిన ఉపాధ్యాయులుకన్నం రమేష్, జ్యోతి దంపతుల కూతురు కన్నం హరిణి నీ విద్యానగర్ కు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు , పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు మానువాడ శంకర్, పి ఆర్ టి యు కరీంనగర్ పట్టణ అధ్యక్షులు దొమ్మాట కరుణాకర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు బొంగోని పరుశరాములు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిణి డిప్యూటీ కలెక్టర్ గా సెలెక్ట్ కావడం సంతోషంగా ఉందన్నారు.

# గంజాయి అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపుతాం

**-శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు**
**-చిగురుమామిడి నూతన ఎస్ఐగా సందబోయిన శ్రీనివాస్**




**చురకలు విలేఖరి చిగురుమామిడి ఏప్రిల్ 4 :** చిగురు మామిడి మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా కరీంనగర్కు చెందిన సందబోయిన శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ మండలం లో శాంతి భద్రతల పరిరక్షణకు పాటు పడతానని వివరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా, గంజాయి సేవించడం మట్కా, అక్రమ ఇసుక రవాణా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం,అనుమతి లేకుండా డ్రోన్లను ఎగురవేయడం, అనుమతి లేకుండా డీజే లను వినియోగించడం వంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టవిరుద్ధమైనటువంటి పనులకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు. నూతన ఎస్సై శ్రీనివాస్ కు పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఇప్పటి వరకు చిగురు మామిడి ఎస్సైగా పనిచేస్తున్న బండి రాజేష్ కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్ వేకెన్సీ రిజర్వుకు బదిలీ అయ్యారు. గత ఏడాదిన్నర కాలంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం తన వంతుగా సహాయ సహకారాలు అందించినటువంటి మండల ప్రజా ప్రతినిధులకు అధికారులకు పత్రిక మిత్రులకు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు స్థానిక పోలీసు సిబ్బందికి రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు విశేష ఆదరణ లభిస్తున్నది

**-మూడు రోజులలో 14 డివిజన్లలో పాదయాత్ర**
**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 4 :** రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గాంధీ రోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించిన నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం గ్రామాలలో సాయంత్రం డివిజన్లలో పాదయాత్ర కొనసాగుతుందని 3,22,24,25 డివిజన్లలో కొనసాగి సుభాష్ నగర్ బుద్ధ విగ్రహం వద్ద ముగుస్తుందని తెలిపారు. గాంధీ మహాత్ముడు వంద సంవత్సరాల క్రితం జాతీయ కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడిగా పనిచేసిన విషయం ఈ తరానికి తెలుపుకుంటూ అదే విధంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించుకుంటూ బిజెపి నాయకులు అంబేద్కర్ ను అవమాన పరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజలలోకి వెళ్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో నియోజక వర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్,స్థానిక డివిజన్ల బాధ్యులు గంట కళ్యాణి శ్రీనివాస్,దండి రవీందర్, జిడి రమేష్,కల్వల రామచంద్రం, కుర్రపోచయ్య,కీర్తి కుమార్,ముల్కల కవిత,యనమల మంజుల, మెండి చంద్రశేకర్, కర్ర రాజాశకర్,ముక్క భాస్కర్, రాజకుమార్, రోళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులకు సన్న బియ్యం

# రవాణా, పంపిణీ వేగవంతం చేయాలి

**-రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ , ఏప్రిల్ 04 :** రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా, పంపిణీ వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరా పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80% వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డ బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతోందని, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందని అన్నారు. రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణా పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఏప్రిల్ 6న శ్రీరామ నవమి సందర్భంగా సీఎం భద్రాచలం వస్తారని, సన్న బియ్యం స్వీకరించిన దళిత గిరిజన కుటుంబాలతో కలిసి భోజనం చేస్తారని మంత్రి తెలిపారు. జిల్లా స్థాయిలో సైతం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా ప్రారంభించడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. సన్న రకం బియ్యం సరఫరా పై ప్రభుత్వ చిత్తశుద్ధి చాటేలా ప్రచారం కల్పించాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటినీ వేగవంతం చేయాలని అన్నారు.

## రైతులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 04 :** దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలకు గుర్తింపు దక్కడం లేదని సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ ఓ కార్యక్రమంలో వ్యక్తం చేసిన అభిప్రాయాల కనుగుణంగా జాతీయ స్థాయిలో త్వరలో హైదరాబాద్ లో రైతు సంఘాల నేతలు,మేధావులతో సదస్సు నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తామని రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు శుక్రవారం ఇక్కడ సమాఖ్య కార్యాలయంలో వెల్లడించారు. పారిశ్రామీకరణ పెరిగి వ్యవసాయం అంటరాని వృత్తిగా మారడం, రైతులకు చిన్న చూపు చూడడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు, రైతు కూలీలకు న్యాయం జరగాలంటే వారికి అన్ని శాఖల్లో రిజర్వేషన్లు కల్పించాలని, లేకుంటే సంపన్నుల ఆధిపత్యంలోనే వ్యవస్థలు ఉండిపోయి కర్షకులకు న్యాయం జరగదని జస్టిస్ ఎన్వీ రమణ వ్యక్తం చేసిన అభిప్రాయాలతో దేశ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతూ చర్చలు జరుగుతున్నాయని ఇది శుభ పరిణామమని పోలాడి రామారావు పేర్కొన్నారు. జస్టిస్ ఎన్వీ రమణ వ్యక్తం చేసిన అభిప్రాయాలకు అనుగుణంగా రైతులకు అన్ని రంగాల్లో తగిన గుర్తింపు కోసం ప్రత్యేక రిజర్వేషన్ల అమలుకు రాజకీయాల కతీతంగా రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో లక్ష్య సాధనకు దీర్ఘ కాలిక ఉద్యమాన్ని నిర్మిస్తామని పోలాడి రామారావు ప్రకటించారు. తాము చేపట్ట బోయే ఉద్యమ పంథా దేశ వ్యాప్తంగా రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించబోతుందని ఇది రైతన్నలు, రైతు కూలీలు అభ్యున్నతి కి నవ శకానికి నాంది పలికుతుందని రామారావు విశ్వాసం వ్యక్తం చేశారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న భగవాన్ రెడ్డికి పరామర్శ



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 04 :** వీణవంక మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని హన్మకొండలోని వారి నివాసంలో కలిసి ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తొరగా కోలుకోవాలి అన్నారు. వారి వెంట అనిల్ రెడ్డి, సదయ్య,వెంకన్న,ఇట్టవేన సంపత్ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (04) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రం లో 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఎల్ హైచ్ పి పడల రమ్య పిల్లలకు, బాలింతలకు పౌష్టిక ఆహారం పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లోక సరిత, పాఠశాల ఉపాధ్యాయులు ,ఆశ కార్యకర్త లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 4 :** ఎస్ డబ్ల్యూఎఫ్ (సిఐటియు) రాష్ట్ర పిలుపు భాగంలో కోరుట్ల డిపో ముందు శుక్రవారం విశ్రాంత కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సూపరిండెంట్ కు వినతిపత్రం అందించారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు జి. తిరుపతి నాయక్ మాట్లాడుతూ ఆర్టిసి సంస్థల్లో దశాబ్దాల కాలం సంస్థ అభివృద్ధి కోసం రక్తం చెమటగా మార్చి పనిచేసి వయస్సు పరిమితుల రీత్యా సంస్థ నుండి ఉద్యోగం విరమణ చేసి జీవనం సాగిస్తున్న వారు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 24 వేల మంది ఉంటారన్నారు. పనిచేసిన కాలంలో చాలీచాలని జీతంతో కూడా సంస్థ అభివృద్ధి కోసం అంకితభావంలో పని



చేస్తున్నారని, ఆర్టీసీకి సేవ చేయడానికి వారి కుటుంబం సభ్యులు అనేక త్యాగాలు చేస్తున్నారన్నారు. ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్స్ స్కీం లేదని, కేవలం పిఎఫ్ లో అంతర్భాగంగా ఉన్న ఈపీఎఫ్ స్కీం ద్వారా పొందే నామమాత్రం పెన్షన్స్ మాత్రమే పొందుతున్నారని,వెంటనే ఆర్టిసి సంస్థ పరిష్కరించాల్సిన సమస్యలు, రిటైర్డ్ అయిన కార్మికులకు రావాల్సిన టెర్మినల్ లివ్వు ఎన్క్యాస్మెంటును రిటైర్ అయిన సెలవు లోపు చెల్లించాలన్నారు. 2022 ఏప్రిల్ నుండి రావాల్సిన వారి కి వెంటనే చెల్లించాలని, రిటైర్డ్ ఎంప్లాయిస్ మెడికల్ ఫెసిలిటీ స్కీమ్ ఉద్యోగి స్పౌంజ్ కు ఉమ్మడిగా 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2017 అరియర్స్ తో డి ఏ. అరియర్స్ చెల్లింపును మోడీ కడుతూ ఇచ్చిన సర్కులర్ నంబర్ 11/2024, 07.06.2024 ను సవరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిష్కరించాల్సింది కనీసం పెన్షన్స్ 9000గా నిర్ణయించాలి డిమాండ్ చేశారు.చట్ట విరుద్ధంగా అమలు చేస్తున్న హైయర్ పెన్షన్ లో దామాషా పద్ధతిని రద్దు చేయాలని, చట్టపకారం రావలసిన పెన్షన్ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యు ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం జి. నరసయ్య, సిఐటియు జిల్లా నాయకుడు కుంచం శంకర్, కొమ్ము హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 4 :** అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద, మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. శుక్రవారం కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు రూ.14,61,000 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని, ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, ఎం ఏ నయిం, కృష్ణారెడ్డి, లచ్చన్న, పసుల కృష్ణప్రసాద్, ముల్కప్రసాద్, నాయకులు ఎలేటి మహిపాల్ రెడ్డి, పుప్పాల ప్రభాకర్, ఎంబేరి నాగభూషణం, చిటిమేల్లి రంజిత్ గుప్తా, ఎలిశెట్టి భూమారెడ్డి, నాగునూరి గంగాధర్, సరికెల్ల నరేష్, తెడ్డు విజయ్, పోతుగంటి శంకర్ గౌడ్, సోగ్రాభి,ముక్కెర లింబాద్రి, గుగ్గిళ్ల సురేష్ గౌడ్, సరికెల్ల నరేష్, ధోడా రంజిత్ రెడ్డి, మరిపెల్లి జనార్దన్, పల్లపు అశోక్, అయ్యుబ్,గణేష్, ఏనుగు రాకేష్ రెడ్డి, రాంచందర్రావు, నవీన్ రెడ్డి, రాజకుమార్, రాజు పాల్గొన్నారు.

# కెవైసిల పేరుతో గ్యాస్ ఏజెన్సీల దోపిడీ

**-పట్టించుకోని అధికారులు**
**-చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 4 :** జగిత్యాల జిల్లాలో వంట గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్న కొందరు ఏజెన్సీల వారు కెవైసి, ఇతరత్రా కారణాల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారు. గ్యాస్ ఏజెన్సీల వారు కెవైసీ, కొత్త పాస్ బుక్ ల పేరుతో, సిలిండర్లు ఇంటికి సప్లై చేసే రవాణా ఖర్చుల పేరుతో విచ్చల విడిగా దోపిడీ చేస్తున్నారు. ఇంటికి గ్యాస్ బుడ్డి సరఫరా చేసినందుకు పట్టణ ప్రాంతాలలో రూ.20 నుండి 30 వరకు, గ్రామీణ ప్రాంతాలలో రూ.50 కి పైగా అధికంగా దోచుకుంటున్నారు. ఇంత దోపిడీ జరిగినా సంబంధిత అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. కొన్ని గ్యాస్ ఏజెన్సీల వారు ప్రత్యేకంగా పని గట్టుకొని ప్రత్యేక టెలికాలర్స్ ను ఏర్పాటు చేసుకొని ఫోన్ కాల్స్ చేయించి వారి ఏజెన్సీ కార్యాలయాలకే వినియోగదారులను పిలిపించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కెవైసి పేరుతో రూ.150 నుండి 200 వరకు, రబ్బర్ ట్యూబ్ మార్పిడి పేరుతో రూ.500 వరకు, ఇంటికి వచ్చి గ్యాస్ సిలిండర్, రెగ్యులేటర్ చెక్ చేయకున్నా చేసినట్లు ఆఫీసుల్లోనే ఫామ్స్ నింపుకొని సర్వీస్ చార్జీల పేరుతో మరింత దోపిడీ చేస్తున్నారు. కొత్త డొమెస్టిక్ గ్యాస్ కస్టమర్ కార్డుల పేరుతో కూడా అదనంగా రూ.150 నుండి 200 వరకు వినియోగదారుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని తనతో పలువురు బాధితులు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ దోపిడీని అరికట్టాలని, దోపిడీకి గురైన వినియోగదారులకు తిరిగి డబ్బులు ఇప్పించాలని ప్రజలు కోరుతున్నారు.

**గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి.**

**చుక్క గంగారెడ్డి, టిజెఎస్ జిల్లా అధ్యక్షులు....**

వినియోగదారుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి.లేని పక్షంలో బాధిత ప్రజల పక్షాన న్యాయ పోరాటం చేస్తాం. వంట గ్యాస్ వినియోగ దారులు ఎవరైనా ఇలాంటి దోపిడీకి, ఫోన్ కాల్స్ కు గురైతే స్థానిక తహసీల్దార్లకు, ఆర్డివోలకు, జిల్లా కలెక్టర్ కు లేదా 1906 టోల్ ఫ్రీ, 18002333555 నంబర్లకు కూడా పిర్యాదు చేయవచ్చు.




## దైవభక్తి కలిగి ఉండి సనాతన ధర్మాన్ని కాపాడాలి



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 4 :** దైవభక్తి కలిగి ఉండి సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గొల్లపల్లి ఎస్సై సతీశ్ అన్నారు. గొల్లపల్లి మండలం భీం రాజ్ పల్లిలో శ్రీరామనవమి సందర్భంగా బీబీకే ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బీబీకే ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అందులో భాగంగా డాక్టర్ శిల్పాదీదీ ప్రవచనాలు మారుమూల ప్రాంతాలకు విస్తరించేలా చేయడం భక్తులను సువర్ణ అవకాశ మన్నారు. ఈ కార్యక్రమంలో బీబీకే ట్రస్ట్ అధినేత బొమ్మెన కుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు కట్ట మహేశ్, లీడ్ ఇండియా శిక్షణ సమన్వయ కర్త తాడూరి శ్రీనివాస్ ఆచార్య, తాడూరి సత్యనారాయణ, జక్కుల తిరుపతి, తాడూరి వంశీకష్ణ, న్యాయవాది విశాల్‌రావు, రాజశేఖర్, మద్దూరి నవీన్, గుండ ప్రశాంత్‌గౌడ్, మారం మహేశ్ పాల్గొన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 4 :** సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనందరావు, యాళ్ల అమర్నాథ్ రెడ్డిలు అన్నారు. కోరుట్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగులపేట గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నల్ల శంకర్ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలన్నారు నల్ల శంకర్ సేవలను వారు కొనియాడారు.శంకర్ ను శాలువా, పూలమా లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నరేశం, మాజీ ఎంపీపీ నారాయణ రెడ్డి,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నరసింహా రావు, పిఆర్టియు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, నాయకులు కోగిల కృష్ణ, అబ్దుల్ వాజిద్,అడ్లగడ్డ శ్రీనివాస్, ధర్మదీప్, సర్తాజ్ హైమద్ పాల్గొన్నారు.

## టీపిసీసీ సేవాదళ్ సంయుక్త కార్యదర్శిగా ముకేశ్ ఖన్నా



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 4 :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సంయుక్త కార్యదర్శిగా జగిత్యాల పట్టణం చిలుకవాడకు చెందిన బోగోజీ ముఖేష్ ఖన్నా నియామకమయ్యారు. బోగోజీ ముఖేష్ ఖన్నాను నియమిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ లాల్జీ దేశాయ్ ఉత్తర్వులు జారీ చేశారు. సేవాదళ్ ను మరింత పటిష్టపర్చాలని ముఖేష్ కు సూచించారు.ముఖేష్ కాంగ్రెస్ పార్టీలో చురుకైనా పాత్ర పోషిస్తూ అంకిత భావంతో పనిచేస్తున్నారని, 2007 లో కాంగ్రెస్ విద్యార్థి విభాగంలో (ఎన్ ఎస్ యు ఐ)పనిచేసి కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపును పొందిన ముఖేష్ ను టీపీసీసీ సేవాధళ్ రాష్ట్ర స్థాయి పదవిలో నియామకం కావడం పట్ల పార్టీ శ్రేణులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.ముఖేష్ ఖన్నాను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా ముఖేష్ ఖన్నా మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. తనకు అవకాశం కల్పించి, తన నియామకానికి సహకరించిన నాయకులకు ముఖేష్ ఖన్నా కృతజ్ఞతలు తెలిపారు.